### పంటల సాగుపై రైతులకు అవగాహన

సారంగాపూర్/మల్యాల, ఏప్రిల్ 2: మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయగా రైతులు వీక్షించారు. సమగ్ర పోషణ యాజమాన్యం, స్వీట్ కార్న్, దోస సాగులో రైతుల అనుభవాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో తిరుపతి నాయక్, ఏఈవో వెంకటేశ్, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. మల్యాల రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వాణి, ఏవో చంద్రదీపక్, ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు అభినందన

మేడిపల్లి, ఏప్రిల్ 2: మేడిపల్లి మండలం పోరుమల్లలోని సన్‌రైజ్ స్కూల్ విద్యార్థి దీక్షిత జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎడ్వర్డ్ జోయెల్ మంగళవారం తెలిపారు. దీక్షితను ఎంపీపీ దొనకంటి ఉమాదేవి-రాజరత్నాకర్ రావు దంపతులు, మాజీ సర్పంచ్ తౌటి తిరుపతిరెడ్డి అభినందించారు.

వెల్గటూర్, ఏప్రిల్ 2: గుల్లకోట ప్రాథమిక పాఠశాల విద్యార్థి పొన్నం విఘ్నేశ్వర్ గౌడ్ నవోదయలో సీటు సాధించాడు. కాగా, మంగళవారం విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చందూరి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు రమాదేవి, ఎం శ్రీనివాస్, ఎన్ నరేశ్‌కుమార్, బీ శ్రీలత, ఏ కృష్ణారెడ్డి, శిరీష అభినందించారు.

### హామీలను అమలు చేయాలి

మేడిపల్లి, ఏప్రిల్ 2: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి క్యాతం దశరథరెడ్డి, మండలాధ్యక్షుడు ముంజ శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తహసీల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మకిలి ఇస్రాయిల్, మాజీ సర్పంచ్ కాటిపెల్లి జగన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోస్కి మధుసూదన్, నాయకులు క్యాతం మహేందర్‌రెడ్డి, రాచర్ల హన్మాండ్లు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### పసుపు క్వింటాలు @ రూ.14,901

మెట్‌పల్లి, ఏప్రిల్ 2: పసుపు ధర రోజురోజుకూ తగ్గుముఖం పడుతుండడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం 1232 క్వింటాళ్ల పసుపు కొనుగోళ్లు జరిగాయి. పసుపు కాడి రకానికి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 14,901, కనిష్ఠంగా రూ.4,016, గోళకు గరిష్ఠంగా రూ. 13,505, కనిష్ఠంగా రూ.7,649, పసుపు చూరకు రూ. 14,019, కనిష్ఠంగా రూ. 3 వేలు పలికింది.

నమస్తే తెలంగాణ CLASSIFIED
CHANGE OF NAME
★ I, LAVUDYA JHONNY NAYAK, S/O. LAVUDYA RAJU NAYAK (OLD NAME), R/O. H.NO. 20-83/2, RUDRANGI VILLAGE & MANDAL, RAJANNA SIRCILLA DIST. PIN: 505307 HAVE CHANGED MY NAME LAVUDYA JAGAN S/O. LAVUDYA RAJU (NEW NAME)
NTK-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# పంట రుణమాఫీ చేయాలి

- ఎండిపోయిన పంటలకు ఎకరానికి రూ. 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలి
- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత



అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే, జడ్పీ చైర్‌పర్సన్, నాయకులు

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 2: రైతులకు వెంటనే పంట రుణ మాఫీ అమలు చేయాలని, ఎండిన పంటలకు ఎకరానికి రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వారు కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ, కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్, సాగునీరు, సకాలంలో ఎరువులు, పెట్టుబడి సాయం అందజేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల పాలనలో రైతులకు ఏం చేసిందని ప్రశ్నించారు.? నాలుగు నెలల్లో 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి రైతుల సమస్యలపై అవగాహన లేదన్నారు. ఇప్పటికైనా సాగు నీటి కోసం ఎస్సారెస్పీ అధికారులతో రివ్యూ నిర్వహించాలని సూచించారు. కేసీఆర్ మీద కోపంతో రైతులను ఇబ్బంది పెట్టడం బాధాకరమన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, పంటలకు సాగు నీరు ఇవ్వని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. ప్రస్తుతం చెరువులు, కుంటలు పూర్తిగా ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, మెట్‌పల్లి ఎంపీపీ సాయిరెడ్డి, కోరుట్ల బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేశ్, ఆర్బీఎస్ మండలాధ్యక్షుడు రాంరెడ్డి పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- కోరుట్ల పట్టణంలోని 28వ వార్డులో పర్యటన



వెన్నెముక నొప్పితో బాధపడుతున్న వ్యక్తి ఎక్స్‌రేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, ఏప్రిల్ 2: పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన పట్టణంలోని 28వ వార్డులో పర్యటించారు. స్థానిక కూరగాయల మార్కెట్‌లో వ్యాపారులు, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు విక్రయించే రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలను నేరుగా కలువడం సంతోషంగా ఉందని చెప్పారు. ప్రజలకు సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. పట్టణంలో ఇంటింటికీ తాగునీరు సక్రమంగా అందించాలని, శుభ్రత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అనిల్, కౌన్సిలర్లు శ్రీనివాస్, సజ్జు, నాయకులు సునీల్, సురేందర్, అతిక్, గంగాధర్, నగేశ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళి



జగిత్యాలరూరల్: సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, నాయకులు

మల్లాపూర్/రాయికల్/జగిత్యాల రూరల్/ఇబ్రహీంపట్నం/కోరుట్ల రూరల్/కథలాపూర్, ఏప్రిల్ 2: జిల్లా వ్యాప్తంగా మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి నిర్వహించారు. కాగా, మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం నాయకులు రంగు రామాగౌడ్, కిషన్‌గౌడ్, తుక్కాగౌడ్, నరేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు. రాయికల్ మండలం ఇటిక్యాలలో సర్వాయి పాపన్న విగ్రహానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌడ సంఘం నాయకులు జవ్వాజి నర్సాగౌడ్, కాటిపల్లి గంగారెడ్డి, సామల్ల వేణు, ఆదిరెడ్డి, మహిపతి రెడ్డి, విష్ణు, కొల్లూరు వేణు పాల్గొన్నారు. జగిత్యాల పట్టణంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. గోపా నాయకులు రవీందర్ గౌడ్, శ్రీనివాస్, తిరుపతి, గంగాధర్, బాస్కర్, తదితరులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నంలో పాపన్నగౌడ్ విగ్రహానికి గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సత్యనారాయణ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. గౌడ సంఘం మండలాధ్యక్షుడు భూసారపు సాయిరాంగౌడ్, నాయకులు పెద్దరాజం, లింబాద్రి, దశగౌడ్, ప్రసాద్, నర్సయ్య, తదితరులున్నారు. కోరుట్ల మండలం అయిలాపూర్, సంగెం గ్రామాల్లో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కథలాపూర్‌లో సర్వాయి పాపన్న విగ్రహానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, మండల ప్రతినిధులు సత్యనారాయణగౌడ్, రాజాగౌడ్, నాయకులు జలందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీజేపీకి ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి

కోరుట్ల, ఏప్రిల్ 2: బీజేపీ సర్కార్ గత పదేళ్లలో విద్యార్థులను, యువతను విస్మరించిందని, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని సీ ప్రభాకర్ భవనంలో మంగళవారం నిర్వహించిన పార్టీ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదని, విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసేలా నూతన జాతీయ విద్యా విధానం తెచ్చిందని ఆరోపించారు. ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ విద్యార్థి లోకానికి చేసిదేమీ లేదన్నారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సమీర్, కార్యదర్శి అక్రమ్, జిల్లా ఆఫీస్ బేరర్స్ శివ సాయి రెడ్డి, రాహుల్, నాగరాజు, ఎండీ గని, మణింద్ర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో మధుసూదన్, పక్కన ఎంపీడీవో స్వాతి

### మల్యాల ఎంపీపీపై నెగ్గిన అవిశ్వాసం

మల్యాల, ఏప్రిల్ 2: మల్యాల ఎంపీపీ మిట్టపల్లి విమలపై సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఆర్డీవో పులి మధుసూదన్ మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బలపరీక్ష నిర్వహించారు. మండలంలో 14 మంది ఎంపీటీసీలకు గానూ 9 మంది హాజరయ్యారు. కాగా, 2/3వ వంతు సభ్యులు అవిశ్వాసాన్ని బలపరచగా, అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు ఆర్డీవో పులి మధుసుదన్ ప్రకటించారు. ఎంపీపీ విమలపై పెట్టిన అవిశ్వాసం నెగ్గడంతో నివేదికను కలెక్టర్‌కు అందజేస్తానని, ఇన్‌చార్జి ఎంపీపీని నియమించేందుకు సంబంధిత శాఖ చర్యలు చేపడుతుందని ఆర్డీవో వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, ఎంపీటీసీలు పోతాని రవి, కొల్లూరి గంగాధర్, క్యాతం పద్మ, ఆగంతం రవళి, ముదుగంటి వనిత, దొంగ అనిత, మరాఠి సంజన, ఎండీ షఫియా, మారంపల్లి నర్సవ్వ పాల్గొనగా, ఎస్ఐ కుమారస్వామి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

### బెల్ట్ దుకాణంపై పోలీసుల దాడి

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 2: మెట్‌పల్లి మండలం మెట్లచిట్టాపూర్ గ్రామంలో బెల్ట్ దుకాణంపై మంగళవారం దాడి చేసినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. 18 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని, నిర్వాహకుడు సాగర్‌పై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, వైద్యాధికారి

- ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి
- కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల, ఏప్రిల్ 2: ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నందున ఎండదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచించారు. జిల్లా కేంద్రంలోని మోతెమాలవాడ, తిప్పన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం ఆమె జిల్లా వైద్యాధికారులతో కలిసి ఎండదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ముద్రించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల మధ్యలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని తెలిపారు. చిన్నారులు, వయోవృద్ధులు ఇంట్లోనే ఉండాలని, వదులుగా ఉన్న దుస్తులను ధరించాలని సూచించారు. ఎండలో పనిచేసే కార్మికులు తరచూ తాగునీటితో పాటు ఓఆర్ఎస్ తీసుకోవాలన్నారు. అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండిపోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందాలని సూచించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి, తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

### ఫీజుల దోపిడీని అరికట్టాలి

మెట్‌పల్లి, ఏప్రిల్ 2: ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏబీవీపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మెట్‌పల్లి మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు కాసిపాక అరవింద్, అభి, వెంకట్, జావేద్, వంశీ, సాయిరాం, రంజిత్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

### కొండగట్టు అంజన్న సన్నిధిలో ఎమ్మెల్యే పూజలు



అంజన్న ఆలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

మల్యాల, ఏప్రిల్ 2: కొండగట్టు ఆంజనేయస్వామిని మంగళవారం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో చంద్రశేఖర్, ఏఈవో అంజయ్య, పర్యవేక్షకులు సునీల్, శ్రీనివాసశర్మ, ఇన్‌స్పెక్టర్లు సంపత్, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

### అట్టహాసంగా మానేరు పాఠశాల వార్షికోత్సవం



నృత్యం చేస్తున్న విద్యార్థులు

కొడిమ్యాల, ఏప్రిల్ 2: పూడూరులోని మానేరు పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. మానేరు ఉత్సవ్-24 పేరిట నిర్వహించిన వేడుకలను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలనే లక్ష్యంతో పూడూరులో పాఠశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతేడాది పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సన్మానించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ఎస్ఆర్ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, జూడో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, ఒలింపిక్ సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, రామ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, ఐలయ్య, రామస్వామి, లింగాగౌడ్, అప్పారావు, మల్లేశం, ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

### 'పది' విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం



నృత్యం చేస్తున్న విద్యార్థులు

కథలాపూర్, ఏప్రిల్ 2: మండల కేంద్రంలోని మాస్టో హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఆట పాటలతో విద్యార్థులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, ప్రధానోపాధ్యాయుడు ఆకుల రంజిత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రేతల పట్టివేత



వివరాలు వెల్లడిస్తున్న సీఐ రవి, పక్కన ఎస్ఐ రామకృష్ణ

పెగడపల్లి, ఏప్రిల్ 2: మండల కేంద్రంలో ఇద్దరు గంజాయి విక్రయదారులను పోలీసులు పట్టుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్యాల సీఐ నీలం రవి వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లా బొప్పాపూర్‌కు చెందిన మెస్రం నగేశ్, జాకీర్‌గూడకు చెందిన పెందూర్ లక్ష్మణ్ అక్రమంగా గంజాయి తరలించి, పెగడపల్లి బస్టాండ్ చౌరస్తా వద్ద విక్రయించేందుకు ప్రయత్నించగా పట్టుకున్నట్లు తెలిపారు. వీరు ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల ప్రాంతంలో గంజాయి అక్రమంగా సాగు చేస్తూ, దానిని నేరుగా ఇక్కడ విక్రయించేందుకు తీసుకురాగా, పక్కా సమాచారం మేరకు ఎస్ఐ జాడి రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నట్లు పేర్కొన్నారు. 2.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఈ సమావేశంలో ఎస్ఐ రామకృష్ణ, ఏఎస్ఐ సత్తయ్య, పోలీసులు తిరుపతి, ఎల్లయ్య, సంపత్‌గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు. కాగా, గంజాయి పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్, డీఎస్పీ రఘుచందర్ అభినందించారు.

### ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే హాజరు

మేడిపల్లి, ఏప్రిల్ 2: మండలంలోని కల్వకోట గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు కాచర్ల సురేశ్, ఆదె లక్ష్మీరాజం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఏనుగు రమేశ్‌రెడ్డి, నాయకులు చేపూరి నాగరాజు, రాంరెడ్డి, ఎండీ షమీ, రాఘవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

### సీనియర్ వైద్యుడికి సత్కారం



వైద్యుడిని సన్మానిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలు

మెట్‌పల్లి, ఏప్రిల్ 2: పట్టణానికి చెందిన సీనియర్ వైద్యుడు రాణవేని సత్యనారాయణను మంగళవారం ఆర్ఎంపీ, పీఎంపీల అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బండి శంకర్, గాజెంగి రాజమల్లయ్య, పెంట లింబాద్రి, లక్ష్మీనర్సయ్య, జోగ నర్సయ్య, దాసరి గంగనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ఈతకు వెళ్లి బాలుడి మృతి

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 2: పట్టణంలోని నాగేంద్రనగర్‌కు చెందిన చరణ్ (16) మంగళవారం స్థానిక చెరువులోకి ఈతకు వెళ్లి గల్లంతయ్యాడు. మత్స్యకారులు, ఫైర్‌సిబ్బంది గాలింపు చేపట్టగా మృతదేహం దొరికింది. మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చరణ్ 8వ తరగతి పూర్తి చేసుకున్నాడు.

### కార్బైడ్ వినియోగిస్తే చర్యలు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 2: నిషేధిత కార్బైడ్‌ను వ్యాపారులు వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని వరంగల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ అమృతశ్రీ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని చల్‌గల్ మామిడి మార్కెట్ యార్డులో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బాపూజీ, కరీంనగర్ జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ తరియానాయక్, జగిత్యాల ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష, చల్‌గల్ మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

### త్రుటిలో తప్పిన ప్రమాదం

కోరుట్ల, ఏప్రిల్ 2: పట్టణంలోని కొత్త బస్టాండ్ ఇన్‌గేట్ సమీపంలో మంగళవారం ఓ బొలేరో వాహనం విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఘటనలో పెను ప్రమాదం తప్పింది. మహారాష్ట్ర నుంచి వరంగల్ వైపు పండ్ల లోడ్‌తో వెళ్తున్న బొలేరో వాహనం ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టగా విరిగిపోయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న విద్యుత్ ఏడీ తిరుపతి, ఏడీఈ ఆంజనేయ రావు వెంటనే అక్కడికి చేరుకుని విద్యుత్ సరఫరా నిలిపివేయించారు. వాహనాన్ని పక్కకు తప్పించిన అధికారులు కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. బోలెరో వాహన డ్రైవర్‌పై విద్యుత్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### బ్రహ్మోత్సవాల ఆదాయం రూ.88,51,604

ధర్మపురి, ఏప్రిల్ 2: ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రూ. 88,51,604 ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు. ఇందులో వివిధ టికెట్ల ద్వారా రూ.24,11,708, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.25,73,270, అన్నదానం విరాళాలు రూ.8.02,230, హుండీల ద్వారా రూ.30,64,396 ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు.

### ఉపాధ్యాయురాలికి అభినందన

సారంగాపూర్, ఏప్రిల్ 2: బీర్‌పూర్ మండలం తుంగూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు మారపెల్లి శ్రావణికి శిఖర ఆర్ట్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నంది పురస్కారం అందజేశారు. కాగా, మంగళవారం శ్రావణిని పలువురు అభినందించారు.

### బాధిత కుటుంబాలకు పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, ఏప్రిల్ 2: నూకపల్లి గ్రామంలో తైదల వంశీ, ముద్దం రాజయ్య, మారంపల్లి ముత్తవ్వ ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. అంతకు ముందు పోతారం గ్రామంలో రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనందరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, వొల్లాల మల్లేశం గౌడ్, సతీశ్‌రెడ్డి, వంశీ, నక్క అనిల్, కనుకుట్ల జలంధర్, తాటిపల్లి లక్ష్మణాచారి, కిషన్, మారంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఆల్ రౌండర్ గంగాధర్‌కు సన్మానం



గంగాధర్‌ను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్

మల్లాపూర్, ఏప్రిల్ 2: మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఆల్‌రౌండర్ గంగాధర్ ఇటీవల శాతవాహన యూనివర్సిటీ నుంచి బెస్ట్ స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్నారు. కాగా, ఆయనను మల్లాపూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు శివ శ్రీనివాస్, రుద్ర రాంప్రసాద్, సంజీవ్, ముత్యాల రమేశ్, మోర సతీశ్, పుప్పాల మహేశ్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కథలాపూర్, ఏప్రిల్ 2: మండలంలోని బొమ్మెన గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం నరహరి మంగళవారం ప్రారంభించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం విక్రయించాలని కోరారు. కార్యక్రమంలో సీసీ రాజు, వీవోఏలు వనజ, శ్రీకాంత్, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం నరహరి